# సౌదర్యం

నరేష్ నున్నా

గు(రపు తోకలా కనబడుతూ పరిమాణంలో అంతకన్నా జానెడు తక్కువున్న జుట్టు మాటిమాటికీ సవరిస్తూ ఇప్పుడిప్పుడే ప్రాణం పోసుకుంటున్న లేత 'అందాల్ని' పైట సరిచేసుకునే ప్రక్రియతో వాటి ఉనికిని ప్రకటిస్తూ, తనవైపు ఆబగా చూస్తూ, తనంటే పడిచచ్చే కుర్రాళ్ళ (నిజానికి అటువంటి వారెవరూ లేకున్నా, అలా ఫీలవుతుందంతే) నుండి తనను రక్షించుకునే భాగంగా స్త్రీ సహజ డిఫెన్సివ్ ఏటిట్యూడ్ కనబరుస్తూ అంతలోనే 'గమనిస్తున్నారా? లేరా?' అన్న క్యూరియాసిటీ వ్యక్తపరుస్తూ...

... పాపం విజ్జి...
తనని చూస్తే భలే జాలి నాకు...

మా ఎల్.ఐ.జీ ఫ్లాట్స్‌లో, మా ఫ్లోర్‌లో ఎదురు పోర్షన్ పాప, తను. ఆ పక్క మిసెస్ పార్వతి సుబ్బారావు...

ఈమె పాతివ్రత్యాన్ని వేలెత్తి చూపలేంగానీ, తన వంక ఆరాధనగా చూసే మగాళ్ళంటే ఇష్టం ఆమెకి. ఎక్కడో గోదావరి జిల్లాల్లో ఓ పల్లెలో పుట్టిపెరిగి, చిన్న వయస్సులోనే పెళ్ళయిపోయిన పార్వతిగారు, ఒక్కసారిగా భాగ్యనగరానికి వచ్చినడి, ఇక్కడ పువ్వుల్లాంటి పాపలు, వారి చుట్టూ సైట్‌కొడ్తూ తిరిగే తుమ్మెదల్ని చూస్తూ, జీవితంలో తాను కోల్పోయిన 'ఆ' మధురానుభవాల్ని గురించి చింతిస్తున్నట్లు కన్పిస్తుంది. 'సాధ్యమయినంత ఓ.టి. చేసి ఎక్కువ డబ్బు సంపాయించాలన్న యావే గానీ, భార్యవంక, భార్యకి నచ్చే విధంగా చూడటం చాతకాని సుబ్బారావ్‌ను చూస్తే ఆమెకు ఇంకా వెలితి. తన వెలితిని పూడ్చుకునేందుకు, అసంతృప్తి దాచుకొనేందుకు, కోరిక తీర్చుకునేందుకే కేవలం ఆవిడ జాబ్ చేస్తుంది. 'ఉద్యోగం' అంటే పెద్దదేం కాదులేండి. ఐ.డి.ఎ. బొల్లారంలో ఒక ఫార్మాస్యూటికల్స్ కంపెనీ ప్యాకింగ్ సెక్షన్‌లో అట. మా కాలనీ నుండి చాల మంది ఆదాళ్ళు బొల్లారంలో ఇలా చిన్న ఉద్యోగాలు చేయడం మామూలే.

సహజ సాంప్రదాయానికి, సిటీ కల్చర్ తళుకులు అద్దుతూ, 'రెంటికీ చెడ్డరేవడి'లా ఆమె చేసుకునే ఇమిటేషన్ మేకప్ ఆమెకెంతో అందంగా నాకెంతో ఎబ్బెట్టుగా అన్పిస్తుంది. ఇక ఆమె కోరిక గురించంటరా? ఎడ్మయిరింగ్‌గా చూసేందుకు ముఖం, దానిపైన మేకప్పులే కావాలా? బొడ్డు కిందకు దిగిన చీరకట్టు చాలదూ...!

ఇక మేము...

అంటే నేనూ, నా రుమ్మేట్ కామరాజూ...

నేను కామర్స్ గ్రాడ్యుయేషన్ పట్టాతో హైద్రాబాద్ వచ్చింది ఏదో పొడి చేద్దామన్నంత పెద్ద ఏంబిషన్‌తో కాదు. ఇంట్లో ఖాళీగా తిని తిరుగుతున్నావని సతాయించే నాన్న పోరు భరించలేక, మా కాముడు నా చిన్న నాటి దోస్త్ కనుక, వాడీ హైద్రాబాద్‌లో 'వివరీతంగా' చదువుతున్నాడు కనుక. వాడి రూమ్‌కి వచ్చి వాలాను. మా వాడు ఇంట్లో వాళ్ళ దృష్టిలో చదువుతుంది. ఎమ్.ఎ. వాస్తవానికి బియ్యే ఫస్టియర్ సబ్జెక్ట్స్ కూడా పూర్తి చేయకుండా, కాలేజీకి 'మహారాజ పోషకుడి' హోదాను వెలగ బెడ్తున్నాడు. ప్రస్తుతానికి నేనో కంపెనీలో చిన్న అసిస్టెంట్ అకౌంటెంట్‌గా, నిరుద్యోగం సాధించాను. ఇంతకు ముందు మేమిద్దరం ఈ బ్లాకుకి కాస్త దూరంలో వేరే బ్లాకులో ఉన్నాం. ఆర్నెల్ల అద్దె ఇవ్వని కారణంగా మా ఫ్లాట్ ఓనర్ మమ్మల్ని బైటకి గెంటేయడం సబబేకదా! ఈ కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో ఇళ్ళకు కొదవా? కాకుంటే, ఓనరెవరో కనుక్కొని, ఆయన్ని కల్పుకొని, ఆయన మెప్పు సంపాదించి, అడ్వాన్సులు చెల్లించి, నిన్నాళ్ల సైలికి శ్రీకారం చుట్టే ప్రయత్నంలో, భాగంగా, తాళం వేయబడిన ఈ రూమ్‌ను వేర్పుగా తెరిచి, దీని జీవితానికి 'వెలుగు' ప్రసాదించాం. ఒక్కో బ్లాకులో మూడు ఫ్లోర్లు, పన్నెండు సంసారాలు, అంటే ఫ్లోరుకి నాలుగేసి... మా ఫ్లోర్‌లో మా పక్కనే ఫ్లాట్ ప్రస్తుతానికి ఖాళీయే. అలా ఖాళీగా ఉంచటమెందుకురా....? ఆ తాళానికి మోక్షం ప్రసాదించి, మనమే ఎవరికయినా అద్దెకిద్దాం...' అని అప్పుడప్పుడూ అంటుంటాడు మా కాముడు. సదరు ఇంటి ఓనర్ పోలీస్ మనిషని తెల్సి ఆ ప్రయత్నం, మా ఆరోగ్యానికెంత మాత్రమూ శ్రేయస్కరం కాదనే ఉద్దేశంతో వద్దంటూంటాను నేను...

మాకే బాధ, శ్రమ కల్గించకుండానే ఫిల్ అయ్యిందా పోర్షన్ ఓ ఫైన్ మార్నింగ్... ఓ రోజు మామూలుగానే తెల్లారింది...

బాల్కనీలో నించొని దంతధావనం చేస్తున్న మా మిత్రద్వయాన్ని చూసి నవ్వుతూ, 'గుడ్మార్నింగ్ మాన్ అంకుల్...' అంటూ విష్ చేసింది. గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉండే చిన్నపాప... బాగా లేట్‌గా లేచామని ఎత్తిపొడుపు ఆ విషెస్‌లో... సిటీలో పెరగడం వలన కన్పించే ఫాస్ట్‌నెస్సే అది. నిండా పన్నెండేళ్ళు లేకున్నా తనతో మాట్లాడాలంటే భయం మా కాముడికి. ఎక్కడ ఇంగ్లీషులో మాట్లాడుతుందో అని...

బదులుగా నవ్వి... 'ఏరా! శ్వేతా!! ఈ రోజు స్కూల్ లేదా?..'' అడిగాము.

ఉందన్నట్లు తలూపుతూనే వెళ్ళిపోయింది లోపలికి. యథాప్రకారం పనిపనాల పరిశీలనలో మునిగిపోయాము.

ఇళ్ళముందు వచ్చే కూరగాయల్ని బేరం చేస్తు పార్వతిగారు, నైట్ పేపర్స్‌తో డ్రైవ్‌కి వెళ్తున్న విజ్జి; బేచులర్స్‌కి బద్ధ శత్రువయిన ఎదుటి బ్లాకు సుగుణ ఆంటీ; కేవలం పేపర్ చూడ్డానికి వెళ్ళిన కారణంగా గంటకు తక్కువ కాకుండా, నా తలలో గుజ్జును నంజుకొని తన ఫాస్ట్‌కి బ్రేక్ చేసే అలవాటున్న గంగాధర్...

అంతా రొటీన్. వాతావరణం అంతా రొటీన్... ఓ ఆటో ట్రాలీ శబ్దంతో ఆ వాతావరణంలో చిరుమార్పు.

'ఈ వేలీ ఏ పోర్షన్‌లోకి అయ్యిందో చూరా!''

కొత్తగా సామానుతో సహా దిచ్చేసి, ఆ వాతావ నాన్ని ఆహ్లాదంగా మార్చిన ఇరవై వసంతాల ఇంతి చూస్తూ అడిగాడు మా కాముడు.

సమాధానం నా నుండి ఆశించికాదు... స్వగతంలో అనుకున్న మాటలవి... తను మా పక్క ఫ్లాట్‌లోకే అ తెల్సి వాడి ఆనందానికి అవధులు లేవు. ముఖ్యంగా ఆ అమ్మాయి ఒంటరిగా ఉండటం మా కాముడి ఆనందానికి అసలు కారణం.

★★ ★★ ★★ ★★

'హల్లో!'' ఆ మర్నాడే పల్కరించానామెన కాజువల్‌గా...

'హలో..' చిర్నవ్వుతో చెప్పింది.

'ఐ యామ్ మాధవ్.. వేణు మాధవ్...'

'బయట నుంచోబెట్టి మాట్లాడుతావేంట్రా.. లోపలికి రండి ప్లీజ్...'

టాయిలెట్‌లో ఉన్న కాముడు ఎప్పుడొచ్చాడో గానీ ఆమె తన పేరు చెప్పేసమయానికి సైంధవుడిలా అడ్డువచ్చాడు...

“ఏం తాగుతారు కాఫీ... టీ?” అడుగుతున్న వాణ్ని చూసి మరింత మండింది. మా రూమ్‌లో మంచినీళ్ళు తప్ప మరేం లేవు. ఏ ధైర్యంతో అడుగుతున్నాడు వీడు...!

“నేనేమన్నా గెస్ట్‌నా?” ఛీఛీ వద్దు...

‘అమ్మమ్మ.. వీల్లేదు. ఫస్ట్ టైమ్ మా రూమ్‌కొచ్చి ఏం తాగనంటే కుదరదు” అని చెప్పి, ఆమె నవ్వునే అంగీకారంగా తీసుకొని, ‘బైదిబై’ మా పాలవాడు రాలేదింకా. మీరేం అనుకోకపోతే కొంచెం పాలు...’ అహహా.. మీరు రానవసరం లేదు నే తీసుకువస్తాగా...” అన్నాడు కామరాజు.

ఆమె ఇంట్లోంచి పాలు, కాఫీపొడి తీసుకువస్తూ, ‘షుగరుంటే చాలండీ, ఇంకేం అక్కర్లేదు...’ అంటున్న కాముణ్ని చూసి నవ్వేసాం ఇద్దరం.

అది ప్రారంభం.

అప్పటి నుండి ఆమెతో పరిచయం పెంచుకునేందుకు ఏవో చిన్నచిన్న ప్రయత్నాలు చేయడం పరిపాటయ్యింది మా ఇద్దరికీ.

★★ ★★ ★★ ★★

‘ఇది నేనే ఇస్తాను...!’

“రేయ్! ఈ లెటర్ ఫస్ట్ చూసింది నేను. కాబట్టి నేనే ఇస్తాను...”



“ఏడ్చావ్! లెటర్ చూసినా కింద నుండి తెచ్చింది నేను. కనుక నేనే....”

మా పక్క ఫ్లాట్ నళిని (పేరీమధ్య తెల్సింది)కి వచ్చిన లెటర్, ఎవరివ్వాలన్నది మా వివాదం.

‘ఎవరిచ్చినా అది చిరక్కుండానే ఇచ్చేయండి ప్లీజ్...’

మా సిగపట్టు గమనిస్తూ, తలుపుదగ్గర నిల్చొని అంది నళిని ముసిముసిగా నవ్వుతూ.

“హిహిహీ...” నవ్వలేక నవ్వాడు మా కాముడు. నవ్వకపోయినా నా పరిస్థితి అంతే...

హఠాత్తుగా మారిపోయింది ఆమె వదనం. కంఠం కూడా...

“మీరే కాదు. ఏ మగాడయినా ఇదే తంతు. మాంసం ముక్క చుట్టూ తోకూపుతూ తిరిగే కుక్కలా... ఇంత వ్యక్తిత్వ రాహిత్యమేమిటో అర్థం కాదు. ‘టు బి ఫ్రాంక్’ నా శరీరం కోసమే మీ ఈ పాట్లయితే. మూడు పచ్చనోట్లు మీవి కావనుకుంటే, మీ పక్కన ఉంటుందది.... ఏమిటి ఆశ్చర్యమా? మీరూహించని నా వృత్తి అదే...’

ఆ షాక్ నుండి తేరుకొని కష్టంపైన గొంతు పెగల్చుకొని అన్నాడు కాముడు.

‘అంటే మీరు... నువ్వు... నువ్వు...

‘మీరు కాస్త ‘నువ్వు’గా మారిందేం? కామరాజు గారూ!’

'నీలాంటి నీతిమాలిన దానికి కూడా 'మీరు' వాడి, ఆ పదాన్ని వృధా చేయడం మెందుకులే...'

మా వాడి మాటల్లో కసి...

'నీతి' పకాలున నవ్వింది ఆమె. 'తాళాలు పగలగొట్టి, దొంగతనంగా రూమ్‌ని వాడుకుంటున్న మీరు నీతిగురించి మాట్లాడుతున్నారా? నీతి తప్పిన వాళ్ళని గౌరవించడం మానేస్తే మీరు అని పిలవడానికి లోకంలో ఎవరూ మిగలరు సుమా!'

'ఓహో! అయితే అందరూ నీలాంటి...'

'ప్లీజ్ హోల్డ్ యువర్ టంగ్... ఎవరంటే నీతివంతులు? తల్లి, చెల్లి తారతమ్యాల్లేకుండా ఆకలి చూపులు చూసే మగవెధవలా? తమని పట్టించుకోకపోయినా, తమవైపు మెచ్చుకోలు చూపులు, విసరకపోయినా, మ్యానర్స్ ఫీలయ్యే పతివ్రతా రత్నాలా? వ్యాపారంలోనూ, మనసులో కూడా, 'కల్తీ'ని నింపుకున్న బిజినెస్ దొరల్నా? ఇన్‌కంమ్ టాక్స్ ఎగ్గొట్టేందుకూ, పేరుకుపోతున్న 'బ్లాక్'ను దాచేందుకూ తమ ఇన్‌ఫ్లూయన్స్‌ను ఉపయోగించే లోఫర్లా? సగటు మనిషి బలహీనతలపైన 'బ్రాకెట్' లాటరీలు, 'రేసులు' అనే రకరకాల పేర్లతో ఆడుకునే ఆ నీచపు పొలిటీషియన్లా? ఎవరు? ఎవరు నైతిక విలువల గీతలోపల బతికేవాళ్ళు? నా జానెడు పొట్టకోసం నేనడే తపన మీకు నీతిమాలినదిగా కన్పించడం వింతే మరి...'

ఆమె ఆవేశాన్ని చూసి! విస్మయం కల్గింది నాకు..

'మీరన్నట్లు 'నీతి నియమాలు' గురించి తర్కించే అర్హత నాకు లేదేమో! కానీ మన బ్రతుకుపోరాటంలో, మీకు తోచినదాన్ని మీరే 'మొరాలిటీ'గా సర్దిపెట్టేసుకొని, మీ పరిధిలో దానికో 'హద్దు' కవచంలా ఉంచుకొని బతికేయడం అంతత్వరగా జీర్ణించుకు పోలేరండి.

'తన ఆపోజిట్ సెక్స్‌ని గమనించడం' అన్నది మనిషి సహజ బలహీనత. సోని మీ పరిభాషలో 'మగాడి సహజ బలహీనత' ఆ బలహీనతకి అతీతంగా, ఐడియల్‌గా ఉండాలనీ, లేకుంటే 'వ్యక్తిత్వ రాహిత్యమనీ అనుకోవడం అమాయకత. ఆ బలహీనత పొందాగా అర్థం చేసుకోవాలే గానీ, 'వ్యక్తిత్వం' అన్న పెద్ద ప్రయోగం అర్థ రహితం. ఆ పరిచయం, ఆ స్నేహం, ఆమె శరీరం కోసం అనుకుంటే, మీరు ప్రపంచాన్ని కేవలం మీ కళ్ళతోనే చూసినట్లవుతుంది. మీ నాదనలోనే అది కన్పిస్తుంది మిస్ నళిని. మీ వంటి వాళ్ళు, మనుషుల నైజాన్ని ప్రవృత్తిని సంపూర్ణంగా విశ్లేషించగలిగామనీ, పూర్తిగా అర్థం చేసుకున్నామని భావిస్తూ, ఆ ఎనాలిసిస్‌లో మీకు కన్పించిన కరెప్టెడ్ ప్రపంచాన్ని అసహ్యించుకుంటూ, ఆ అసహ్యాన్ని వ్యక్తం చేసుకునేందుకు చేసే వెర్రి ప్రయత్నాలకే, 'తిరుగుబాటు' అనే లేబుల్ తగిలించుకుంటారు. మగవాడి వీక్‌నెస్ పైన ఆడుకుంటున్నానని మీరు సంతృప్తి పడినట్లే, మీ శరీరాన్ని వాడుకొని వాడు ఆనందపడ్తాడు. ఎటు తిరిగి అరిటాకులు మీరే. మీ వ్యక్తిగత ఇబ్బందులు నాకు తెలియవు. మీ జానెడు పొట్టకే మీరీ వృత్తిలో ఉన్నారంటే అది వంచనే అవుతుంది. మనల్నే కాదు. మిమల్ని మీరే వంచించుకున్నట్లు. డిగ్రీ చదివిన మీరు, స్ట్రగుల్ ఫర్ ఎగ్జిస్టెన్స్ ఇన్ రైట్‌వే చేయలేకపోవడానికి కారణం కేవలం మీ ప్రయత్నలోపమే. నిజంగా మీరు మారాలనుకుంటే మీ పాత జీవితానికి స్వస్తి పలకండి. కొత్త బ్రతుక్కు బాటలో సహోదయానికి నాంది పలకండి...'

★★ ★★ ★★ ★★

ఆ తర్వాత మరో పదిరోజుల్లో మా కంపెనీలో రిసెప్షనిస్ట్ అయ్యింది మిస్ నళిని. మరో పదివారాల్లో మిసెస్ నళినీ మాధవ్ అయ్యింది రిజిస్ట్రార్ ఆఫీస్‌లో...

బంధువులెవరూ రాని మా పెళ్ళికి మా కాముడు మరికొద్ది మంది మిత్రులే పెళ్ళిపెద్దలు.

అమ్మానాన్న కూడా రాలేదు ఆశీర్వదించేందుకు.

నళినీ తరపున వాళ్ళు బ్రతికిలేక...

నా తరపున ఈ పెళ్ళి ఇష్టంలేక... ●

# తీగలపై మొలిచే మాంసం

తీగలపై మొలిచే మాంసమా?! అని ఆశ్చర్యపోతున్నారా? "ప్రయోగాల పరుగు పందెంలో పరిగిడుతున్న మానవుని ఇంద్రజాలమా" అని అనుకుంటున్నారేమో అదేమి కాదు నేచర్‌గిఫ్ట్ మాత్రమే. కాయగూరల రాజ్యంలో మనకు లభించే ప్రోటీన్లరాజు "సోయాబీన్స్" అందుకే సోయాబీన్స్‌కు "తీగపై మొలిచే మాంసం" అన్న బిరుదు ఇవ్వవచ్చు.



మనదేశంలో ఆచార వ్యవహారాలను గట్టిగా పాటించే చాలామంది శాకాహారులు, జంతువుల మాంసాన్ని తిననివారు ప్రోటీన్లకు మూలము ఈ సోయాబీన్స్ అని నమ్ముతున్నారు. ఇక ఆహారంగా సోయాబీన్స్ పుష్టికరమైనది. మాంసం బదులు ఈ బీన్స్ చక్కగా ఉపయోగపడుతాయి. సోయాబీన్స్ ఖరీదైన మాంసకృతులు, శక్తినిచ్చే గుణం, విటమిన్ 'బి' సమృద్ధిగా ఉన్నాయి. మానవునికి తెల్సిన వాటిలో అతి విలువైన పోషకాహారం సోయాబీన్స్‌ని అని చెప్పాలి. మన భారతీయులు సోయాబీన్స్‌తో చేసే రకరకాల వంటల రుచికి అలవాటు పడలేదు. కాని, నేడు అమెరికన్ల ఆహారంలో ప్రత్యేక స్థానాన్ని పొందినది. సోయాలో భాస్వరం, ఇనుములతో పాటు కాల్షియమ్ కూడా మెండుగా వుంది. ఇప్పుడు మనకు సోయాపిండి బజార్లలో దొరుకుతుంది. పిండిని పోల్చితే గోధుమపిండిలో కన్నా సోయాపిండిలో పదిరెట్లు ఎక్కువగా మినరల్స్, పదిహేనురెట్లు ఎక్కువగా కాల్షియమ్ ఉన్నాయి. పాలలో కంటే మూడు రెట్లు ఎక్కువ ప్రోటీన్లు సోయాబీన్స్‌లో ఉన్నాయి.

ఇది రుచికరమైనది, సులువుగా జీర్ణమౌతుంది. అందుబాటైన ధరకు లభ్యమయ్యేది మరియు ఏ ఇబ్బందులు లేక తినుటకు వీలైనది. సోయాపాలు యందు కూడా మనం శ్రద్ధ వహించవలసివుంది. సోయాపాలు ఏమిటా అని ఆశ్చర్యపోతున్నారా? మీకు వచ్చే మొదటి ప్రశ్న "సోయాపాలు ఎలా తీస్తారు?" అన్నదే కదూ? బాగా నానబెట్టిన సోయా గింజలను గ్రైండ్ చేసినా లేదా రుబ్బినా సోయాపాలు వస్తాయి. ఈ పాలలా (ద్రవం) రసం మాత్రం అంత రుచిగా ఉండదు. సోయాసాస్‌ని కాలానుగుణంగా వచ్చే కూరగాయలు బదులు సూప్స్‌కి, గ్రేవీస్‌కి, సాసెస్‌కి, సాండ్‌విచెస్‌కి, సలాడ్‌కి, రైస్ (అన్నం) బంగాళదుంపలు వంటి కార్బోహైడ్రేట్స్ గల పదార్థాల బదులుగా కూడ ఉపయోగించుకోవచ్చును. ఇందులో ఉప్పు ఎక్కువగా ఉంటుంది. కాబట్టి వండేటప్పుడు వండే పదార్థానికి పట్టే ఉప్పులో సగం మాత్రమే వేయాలి. సోయా వెన్నలో సోయాబీన్స్ యొక్క అని పౌష్టిక పదార్థాలతో పాటు అధికంగా నూనె ఉంటుంది. అందరూ దీన్ని ఉపయోగించ ఇష్టపడరు. కాని చాలామంది సోయా వెన్నను నూనె బదులు ఉపయోగించుకుంటారు. సోయాబీన్స్‌ని వండటానికి ఎక్కువ సమయం నానబెట్టిన తరువాత మొదటి కంటె రెట్టింపు అవుతాయి ఎలా అంటే ఒక కప్పు సోయాబీన్స్ నానబెట్టితే నానిన తరువాత రెండు కప్పులు అవుతాయి.

కాజ హావిత